వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్న ఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించు నది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవచ్చును. కాన పరమ ప్రమాణములుగ ఎంచరాదు.]

మార్చి 14 వ తేదీ మొదలు మార్చి 20 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి (మీనం) శుక్ర రాహువులు (మేషం) (గురువు, ధనస్సు) కుజకేతువులు (కటకం). బుధుడు (కుంభం) చంద్రుడు (మేష, వృషభ, మిథున, కటకాల్లో). 14 గురు చంద్ర (కోణం). 15 శనిచంద్ర, కుజ చంద్ర (కేంద్రం). 16 బుధచంద్ర కేంద్రం 18 రవి గురు (కేంద్ర). గురు చంద్ర (సమ సప్తకం). బుధ చంద్ర (కోణం).

ధరలు

ప్రత్తి (జాటిల్లా) నూలు వస్త్రాలు

ఈ వారంలో శుక్ర రాహువుల అన్యోన్య సామీప్యం భ నీనక్షత్రంలో స్పెక్యులేషన్ మార్కెట్టులో అభివృద్ధిని సూచిం చరు. వస్త్రాలూ—నూలూ హెచ్చు తగ్గులు అవకాశ మున్నది.

వెండి—బంగారాలు

18 సాయంత్రం 4 గంటలకు అస్థిర ధోరణి కలుగుతుంది

వాటాలు

[illegible]

ధాన్యములు—ఆహారవస్తువులు

[illegible]

లగ్న ఫలాలు

మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

[illegible]

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1 2 పాదాలు)

[illegible]

మిథునం (మృగశిర 3 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

[illegible] ...లలో పుంసుకు పోతలుగుతాయి. ప్రయాణ సందర్భాలలో జాగ్రత్త అవసరం. కుటుంబంలో స్వాకబలం, భార్యాభర్తల ఆరోగ్యం పనిగా నుండదు. 16, 17 ల్లో శరీ స్కారాలలో కలహాలం కలుగుతవి. నుండే మాగించండి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో మీరు (ఉత్సాహంగా [illegible]) మనస్సు చెదిరుండా [illegible]

...నా చుకోవడం అవసరం. [illegible] గాలలో అకారణ [illegible] రావలసిన డబ్బు చేతికిరాకా ప్రతికక్షులు వల్ల ఆటంకాలు కలిగి [illegible] అవకలి. అతి [illegible] వ్యాధులు వల్లా ఆరోగ్యం బిన్నంగాదయుండును. 16, 17 లలో ప్రాతలూ ఇతరుల వలనా లాభకరం. 19 కంప్లుమంట అతిరిబాధ.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఈ వారంలో 15 సాయంత్రంవరకు కొన్ని ప్రయత్నాలు సాధించ విశ్వప్రయత్నాలు చేస్తారు. కాని ఫలించే సూచనలు లేవు. కాని మీ ప్రయత్నాలు విసుగుకల్ల విడువవద్దు. 16 నుంచి చిత్రంగా మీరు విడువదలచుకున్న కార్యాలు సానుకూలం అవుతవి. సంఘంలో గౌరవాభివృద్ధి కలుగుతుంది. సాహసక ప్రవర్తనం [illegible] అనారోగ్య సూచనలున్నవి. 18, 19 ల్లో కరి స్కారాలూ ప్రాతలూ లాభకరం.

కన్య (ఉత్తర 2 3 4 పాదాలు హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో శుభగ్రహస్థితి [illegible] మాలంగా అగపడదు. కాని మీరు బహు ప్రయత్నంమీద అలవాటుపరచుకున్న ఆత్మ (ఈశ్వర) విశ్వాసంవల్ల ప్రయత్నాలు సాధించకలుగుతారు. ప్రయాణం అంటుంది వస్త్రాలూ ముత్యాలూ వ్యాపారం—లాభకరం. ఉమ్మడి వ్యాపారస్తులలో కలతలకువిలుంది. పట్టుదలవదలి యత్న కార్యం ముగించుకోండి. 17, 18, 19 ప్రయాణం బంధువమాగమం.

తుల (చిత్త 8, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 8 పాదాలు)

ఈ వారంలో మీలాభాధిపతి (గురు రాట్) ఉపచయసంచారం శుభత్వాన్ని సూచిస్తుంది వ్యాపారాదుల్లో—[illegible]

[illegible]

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

[illegible]

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

[illegible]

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2, పాదాలు)

[illegible]

కుంభం (ధనిష్ఠ 3 4, పాదాలు శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

[illegible]

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

[illegible]

జిల్లా పరిపాలనా డిమాండు

మదరాసు అసెంబ్లీలో చర్చ

మదరాసు, మార్చి 12. మదరాసు అసెంబ్లీసభ యీవారి స్పీకరు శ్రీ జే. శివషణ్ముగం గారి అధ్యక్షతను సమావేశమై నపుడు ప్రశ్నోత్తరాలైన తరువాత శ్రీ వి. రాఘవయ్యగారు లేచి ముస్లింసభ్యులు చాలామంది లీగునుండి రాజీనామా నిస్తారని యీ ఉదయం పత్రికలలో ప్రకటింపబడి యున్నదని ఆ సమాచారం స్పీకరు గారికి యేమైన అధికారకంగా ప్రతిపక్షనాయకుడేమైన తెలియజేసినా యనియు కొంతమంది ముస్లింసభ్యులు లీగునువదలి వేసే కారణమున ప్రతిపక్ష నాయకుడు ఎవరై యుండవలెనను సంగతి తేల్చియున్నా రా అని యడిగిరి.

ఆ సంగతి అధికారరీత్యా తెలియదని స్పీకరుగారు తెలిపిరి. పిదప సభా నాయకుడు డా॥ పి. సుబ్బరాయన్ గారు జిల్లా పరిపాలన చిల్లరపద్దుల డిమాండు చర్చ ముగిసినమీదట ఎక్సైజు డిమాండు మోటారుబండ్ల చట్టం డిమాండులను ఆలోచనకు తీసుకోవలసినదని ప్రతిపాదించిరి. ఈ ప్రతిపాదనను సభవారు ఆమోదించిరి.

జిల్లా పరిపాలనా డిమాండు

ఆ పైని రివిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు జిల్లా పరిపాలనకు చిల్లర ఖర్చులకు రూ 62308100 గ్రాంటును కోరుతూ డిమాండును ప్రతిపాదించిరి.

శ్రీ వెంకట్రావుగారు యీ జిల్లా పరిపాలనా డిమాండు యింత పెద్ద మొత్తంగా నుండుటకు దానిలో అనేక పద్దుల క్రింద న్యాయములు అనగా రెవిన్యూ ఉద్యోగుల జీతాలు, రూరల్ బ్రాడ్కాస్టింగు, [illegible]

[illegible]

...ఆదర్శవంతంగా జరుగుటకు హరిజనులకు వలసిన వసతులను కలుగజేయవలెనని యున్నది.

శ్రీ ఆనంద నంబియార్ గారు కమ్యూనిస్టు పార్టీని, కార్మిక సంఘాలను అణచుటకు ప్రభుత్వంవారు చేస్తున్న చర్యలను ఖండించిరి. ప్రజాసామాన్యం యెడల జిల్లా అధికారుల వైఖరి మారవలెనన్నారు.

జనాబ్ నిజాముద్దీన్ జిల్లా పరిపాలనను విమర్శిస్తూ శ్రీ కొండ వెంకటప్పయ్య మహోత్సవానికి వ్రాసిన ఉత్తరాన్ని మంత్రిగారు గమనించాలన్నారు. ఎవరైనా ఉద్యోగిని ఈ లంచాలు ఏమయ్యాయిబాబు అని అడుగుతే —"కొండ వెంకటప్పయ్యగారి ఉత్తరాన్ని చూచుకో—ఏదో నాయకుల యోపాయాలకోసం కష్టపడి పనిచేసే మాలాటి పేదల్ని ఎందుకు కష్టపెడతవు?" అంటున్నారని మంత్రులు ఇంకొకర్ని పరిపాలించే ముందు, తమ్ము తాము పాలించుకోవటం నేర్చుకోవాలి. హరిజనుల ప్రత్యేకత [illegible] ఉండకూడదు. సవర్ణ హిందువు వార్డు కలుపుకు పోవాలని నిజాముద్దీన్ గారన్నారు.

శ్రీ [illegible]నారాయణుడు ప్రతి గ్రామానికి ఒక రేడియో ఏర్పరచాలని సూచించారు. ఉద్యోగులు లంచాలు పుచ్చుకొనుటకు అవకాశాలు లేకుండా చేయాలి. [illegible] ఉద్యోగులకు వంశపారంపర్య హక్కుల్ని తొలగించి, చదువుకున్న వారిని సరైన జీతాలిచ్చి నియమించాలి. ఒక్కొక్క ఫిర్కాకు కనీసం ఒక్కటైనా ట్రాక్టర్ ఉండాలని శ్రీ రాజారాం కోరారు.

జనాబ్ మజీద్, పెరియ కుటుంబన్ కూడా మాట్లాడారు.

శ్రీ గ మెల్లి ఉమా స్వామి, [illegible]

[illegible]

నౌకానిర్మాణంలో మన ప్రాచీన ఔన్నత్యాన్ని తిరిగి అందుకోవాలి

సింధియా కంపెనీ కృషిప్రశంస

శ్రీ కపిలగోపాలరావు, బి ఏ

భారతదేశానికి (పాకిస్తాన్ కూడా కలుపుకొని) మొత్తం 4500 మైళ్ళ నిడివిగల కోస్తావున్నది. ఈ సముద్రతీరమంతా విస్తారమైన సముద్ర సంపదతో అలరారే ప్రాంతం. భారతదేశం అతి ప్రాచీనకాలం నుంచీ నౌకావ్యాపారంలో అత్యున్నత స్థితిని అందుకున్న దేశం. సాలుకు 70 లక్షల టన్నులవరకూ కోస్తా వ్యాపారం సాగుతున్నది. మన దురదృష్టవశాత్తూ ఈ వ్యాపారంలో సాల్గోవంతు మాత్రమే భారతదేశ నౌకాసంస్థల అధీనంలోవున్నది. ఈ నాడు మనవి అని చెప్పుకోడానికి మొత్తం మూడులక్షల టన్నుల ప్రమాణంగల నౌకలు మాత్రమే. ఈ మూడులక్షల టన్నుల ప్రమాణంగల పైనా విదేశీయ నౌకానిర్మాణ శాలలో తయారైనవే, భారతదేశ కోస్తా వ్యాపారమంతా మనచేతులలోనే వుండాలంటే, 20 లక్షల టన్నుల ప్రమాణంవరకైనా నౌకలు వుండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్నది. అప్పుడు విదేశాలతో ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని కూడా భారతీయ నౌకలతోనే సాగించటానికి వీలవుతుంది.

కోస్తావ్యాపారం చేస్తున్న మొత్తం ఆరడజను భారతీయ నౌకాసంస్థలలో ఒకటి మాత్రమే నౌకానిర్మాణ కార్యక్రమాన్ని కూడా తలపెట్టి పనిచేస్తున్నది. మిగతా కంపెనీలన్నీ పాతనౌకలతోనే తమ కార్యకలాపాన్ని సాగిస్తున్నవి. ఏ జాతి అయినా నౌకావ్యాపారంలో అభివృద్ధి సాధించ దలుచుకొంటే, అట్టి వ్యాపారానికి అవసరమైన నౌకా ప్రమాణంలో సగభాగమైనా విధిగా కలిగివుండాలి. ...

సింధియా కంపెనీ పుట్టుపూర్వోత్తరాలు

విశాఖపట్నంలోని సింధియా నౌకానిర్మాణాశ్రయం భారత దేశంలోకెల్లా మొట్టమొదటిదని చెప్పవచ్చును. మహాసముద్రములలోకికూడా పోవటానికి అనువైన ఓడలను నిర్మించటానికి యీ నిర్మాణాశ్రయం ఉద్దేశింపబడినది. 10 వేల టన్నుల ప్రమాణం కలిగిన ఓడల నిక్కడ నిర్మింపవచ్చును.

అనేక తీరప్రదేశాలను, రేవులను పరిశోధించినమీదట, అనేక నౌకాశాస్త్ర నిపుణుల సలహాలు గైకొన్నమీదట విశాఖపట్నమే తగినస్థలమని సింధియా కంపెనీ నిశ్చయించింది.

అసలు 1938-39 సంవత్సరంలోనే సింధియా కంపెనీవారు నిర్మాణాశ్రయం కట్టాలని తలపెట్టారు. కాని యుద్ధం ప్రారంభం కావడంతో బ్రిటన్‌నుంచి రావలసిన సాధన సామగ్రికి, నిపుణులకు ఆంతరాయం కలిగింది. సింధియా కంపెనీ కామకట్టిన ఓడలను ప్రభుత్వాధీనం చేస్తామని హామీ యిచ్చినమీదట బ్రిటిష్ ప్రభుత్వం నిపుణులను సాధనసామగ్రిని పంపడానికి శ్రద్ధ తీసుకున్నది.

1941 జూన్ నెలలో బాబూ రాజేంద్రప్రసాద్ సింధియా నిర్మాణాశ్రయానికి శంకుస్థాపన చేశారు. పెద్దపెద్ద ఆశలతోనే బయలుదేరినా, కంపెనీకి మొదటినించీ అన్నీ చిక్కులే కలిగాయి. ఇనుము, ఉక్కు కలప మొదలైన అవసరవస్తువులు లభించటం కష్టమైనది. ...

సింధియా కంపెనీ డిప్యూటీ మేనేజర్ ఎ. యస్. నారాయణ్

నౌకానిర్మాణ కార్యక్రమం

...

ప్రభుత్వ నౌకాశాఖ ఇదివరకే ఒప్పుకున్నది. పని ఇదివరకే ప్రారంభించినప్పటికీ ఈ కంపెనీ ఎన్నో చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చింది. 1942 ఏప్రిల్‌లో విశాఖపట్నంపై జపాన్ విమానాల దాడి జరిగినప్పుడు ప్రభుత్వాదేశం ప్రకారం పనిని ఆపివేయవలసి వచ్చింది. తిరిగి 1943 లో గాని పని ప్రారంభం కాలేదు. కంపెనీకి మూలధనం కింద ఇప్పటివరకూ 4 కోట్ల రూపాయలు వెచ్చించారు. నౌకా నిర్మాణశాలను పూర్తిగా ఏర్పరచడానికి ఇంకా 6 కోట్ల రూపాయలు అవసరమని అంచనా. శాశ్వతమైన ఉక్కు, కలప, ప్రాపెల్లింగ్ యంత్రాలు వుంటేగాని పని సాగదు. ప్రస్తుత ధరల ప్రకారం ఒకొక్క నౌకను నిర్మించడానికి 50 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. ఇదే ప్రమాణంగల నౌకను బ్రిటనులో నిర్మించడానికి 36 లక్షలవుతుంది. (1946 ధరల ప్రకారం.)

ఈ కంపెనీ తమకు కావలసిన విద్యుచ్ఛక్తిని ప్రభుత్వంవద్ద కొంటున్నది. ప్రత్యేక సబ్‌స్టేషన్ను నిర్మించి, కావలసిన విద్యుచ్ఛక్తిని సప్లయి చేసుకుంటున్నది. సింధియా నౌకా నిర్మాణశాలలో 3000 మంది కార్మికులు పని చేస్తుంటారు; వీరుగాక కంట్రాక్టర్లవద్ద మరొక 3 వేల మంది వుంటారు. వీరికి ప్రత్యేక నివాస సౌకర్యాలు వున్నవి.

సాంకేతిక నిపుణులలో 7 గురు యూరపియన్లు వున్నారు. వీరు బ్రిటిష్ నౌకా నిర్మాణశాలలలో పని చేసిన అనుభవజ్ఞులు. సరుకు ఓడలను, ప్రయాణీకుల ఓడలను కూడా ఇక్కడ నిర్మించవచ్చు.

అధికోత్పత్తి:

శ్రామికులకు పారిశ్రామికులకు సంపూర్ణ సామరస్యం అత్యంతావశ్యకం

శైశవావస్థలో ఉన్న భారత నౌకా పరిశ్రమలో పనిచేయు కార్మికుల ప్రత్యేక బాధ్యతలు

ఈ కాలంలో యంత్రాగారములయందు వివిధవర్గములవారికి వ్యవహారసంబంధములు ఉండవలసినరీతిగా ఉండుటలేదు. కనుక ప్రస్తుతము మనదేశమందు శైశవావస్థలో ఉన్న నౌకానిర్మాణ పరిశ్రమ సందర్భములో కూడా పైవిమయము వర్తించును.

పరిశ్రమను నిర్వహించెడి నిర్వాహకులకు కార్మికులకు సవ్యమైన వ్యవహారసంబంధము అన్నరోజులనే ఉత్పత్తి గరిష్ఠప్రమాణములో నుండును. ఉభయులకు పరస్పరగ సద్భావం, యుక్తాయుక్త పరిజ్ఞానం, సౌమ్యత ఆనది ఉన్నట్లయితే ప్రస్తుత సంక్షోభావస్థలో కూడా ఉభయుల మధ్య ఘర్షణ లేకుండా పని జరగవచ్చును. ఘర్షణ ఉన్నప్పటికీ అది అత్యల్పముగా నుండకలదు.

అనేకరకముల పనివారు

నౌకానిర్మాణ పరిశ్రమయందు అనేకరకముల పనివాండ్లు పనిచేయుచుందురు. ఇన్ని రకాలవారు మీ యితర పరిశ్రమయందును ఉండరు. వీరిని 1. శిల్పప్రవీణులు, 2. సాధారణ శిల్పులు, 3. పనితనములేని పాటకపుజనులు అని మూడుతరగతులలో స్థూలముగా విభజించవచ్చును. ప్రస్తుతము ఇచటి నౌకానిర్మాణశాలలందు ఈ క్రిందిరకముల పనివాండ్లు పనిచేయుచున్నారు. 1. కమ్మరులు, 2. ఉద్ధాపకులు (ఎరెక్టర్లు) 3. ప్లేటు సెట్టర్లు (చట్రం బిగించేవారు), 4. సెమ్‌తో పనిచేసేవారు, 5. మార్కర్లు, 6. రివెటింగు చేసేవాళ్లు, 7. వండ్రంగులు 8. ... బిగించేవారు, 9. ఎలెక్ట్రిక్ పనివాండ్లు, 10. స్ప్రింగులు చుట్టచుట్టేవారు, 11 రాగితగరం పనివాండ్లు, 12 క్రేను డ్రయివర్లు, 13 యంత్రశిల్పులు, 14. పోతపోసేవాండ్లు 15 పరీక్షకులు, 16 గొట్టాలు బిగించేవారు, 17 వడ్రంగులు, 18 ... చేసేవాళ్లు, 19. లాఫ్ట్స్ మెన్ 20 కాపీపనివాండ్లు.

ఇచటి నౌకానిర్మాణ కర్మాగారమందు పనివాండ్లకు నిర్ణయింపబడిన జీతబత్తెములు మొదటినుండియు ఉదారముగా నిర్ణయింపబడి యివ్వబడుచున్నవి.

ఇచటి కార్మికులు నివసించుటకు ఒక కార్మికవాడను రూ 40 లక్షుల ఖర్చుచేసి నిర్మించనిశ్చయించినది. ఈ కార్మికవాడను ఇంకా అభివృద్ధి చేయుచున్నాము. చాలా చౌక అద్దెలకు వీరికి ఇండ్లు యివ్వబడుచున్నవి. వారికి మంచినీటి సప్లయి వినోదార్థమైన పార్కులు, వారి పిల్లలకు ఉచిత విద్యాబోధన, ఆటలు ఆడుకొనుటకు క్లబ్బు, ఉచిత వైద్యసహాయము, ప్రసూతిచికిత్సా సౌకర్యములు వగైరా ఏర్పాటు చేయబడినవి. కార్మికజనయోగక్షేమములను కనిపెట్టి చూచుటకై కార్మిక క్షేమ పరిశీలనాధికారి నియమింపబడియున్నారు. ఒక విద్యాశాలను నిర్మించుటకును ఒక వైద్యశాలను నిర్మించుటకును ఒకస్కీము ప్రారంభింపబడినది.

ఈ నౌకానిర్మాణ పరిశ్రమ ఇంకను శైశవావస్థలో ఉన్నది. కానిమిగిలిన యితర పరిశ్రమలు యీ దేశములో గత కొంతకాలమునుండియు కొన్ని స్థిరమైన పద్ధతులలో పాదుకొనియున్నవి. ఈ పరిశ్రమ క్రొత్తది. అగుటవల్ల ఇందులోని పనివాండ్లకు కూడా ఇప్పుడిప్పుడే కొంత శిక్షణయిచ్చుచున్నాము. కనుక, యితర పరిశ్రమలతో పోల్చిచూచిన యెడల యిచటి కార్మికజనసౌకర్య పదుపాయములు చాలా ప్రశస్తముగా నున్నవని చెప్పక తప్పదు.

కార్మికులలో యీ కంపెనీ యజమానులు సౌఖ్యంగా సామరస్యంతో వ్యవహరించినయెడల కార్మికులు ఎక్కువగా పనిచేయుటయున్నూ అందువల్ల ఎక్కువ పని జరుగుటయున్నూ సంభవించును. అమాట నిజమే. వారిచేత ఎక్కువ పని చేయించు నిమిత్తమే మాత్రమే గాక, కార్మికులు మానవమాత్రులనే కారణమున వారికి కావలసిన జీవిత సదుపాయములను చేయవలెననే విషయమును యీ కంపెనీ గ్రహించి వ్యవహరించుచున్నది.

సంఘర్షణ లేకుండా పని జరుగవలెను

దేశములో ఉత్పత్తి హెచ్చవలసిన తరుణమిది. ఉత్పత్తి ఎంతైనా హెచ్చవలసియున్నది. ఇటువంటి అధికోత్పత్తి అవశ్యకమైన యిప్పుడు కార్మికులకు పరిశ్రమల నిర్వాహకులకు సంఘర్షణలు లేకుండా ప్రశాంతముగా పనిసాగవలెను. పారిశ్రామిక సామరస్యత అత్యవసరమని మన భారతీయ ప్రభుత్వ వర్గము గ్రహించెను. ఇందుకొరకై చేయవలసిన ఏర్పాట్లను చేయుటకు ఇండియా ప్రభుత్వ ప్రతినిధులును, పరిశ్రమల యజమానులును, కార్మిక ప్రతినిధులును ఢిల్లీలో పారిశ్రామిక మంత్రి డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీగారి అధ్యక్షతన సమావేశమై ఒక ఒడంబడికకు వచ్చిరి. కనీసము మూడేండ్లవరకైనను కార్మిక పారిశ్రామిక సామరస్యం నిరంతరం ఉండవలెనని నిర్ణయించెను. కార్మికసమ్మెలు కార్మిక బహిష్కరణములు లేకుండా ఉభయులు గ్రహించవలెను. ఉభయులకు మధ్య తగాదాలు వస్తే వాటనే పరిష్కరించుటకు తగిన సిబ్బందిని పంచాయితీ వర్గములను గవర్నమెంటువారు ఏర్పాటుచేయ దలంచిరి. ఆ సూత్రములనే అనుసరించి సింధియా కంపెనీవారును ఇచటి నౌకానిర్మాణశాలల కార్మిక సమితియును ఇటీవల ఒక ఒడంబడిక ఏర్పరచుకొనిరి.

పరిశ్రమలకు సంబంధించిన ఉభయ పక్షములసామరస్యాభివృద్ధికై వర్క్సు కమిటీలు ఏర్పాటవలెను. ఇట్టి కమిటీలయందు కంపెనీ నిర్వాహకుల ప్రతినిధులును, కార్మికవర్గ ప్రతినిధులును చేరియుందురు. పారిశ్రామిక సామరస్యమునకై ఇండియా ప్రభుత్వము తయారుచేసిన చిత్తుచట్టము ప్రస్తుతము కేంద్ర శాసనసభలో చర్చింపబడుచున్నది. ఆ చిత్తు చట్టములో కూడా వర్క్సు కమిటీలను ఏర్పాటు చేయవలెనను నిబంధనము కలదు. ఈ చట్ట నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వము అనుసరింప వలసియున్నది. కాబట్టి కార్మిక వివాదములను పరిష్కరించుటకు ఆయా పరిశ్రమల యందు ఏర్పాటు చేయబడిన ఇటువంటి అంతరంగిక కమిటీలే ఎక్కువ సమర్థమైనవి. బయటివారికి నిజ సందర్భ పరిస్థితులు బాగా బోధపడ జాలవు. కనుక కర్మాగారములందు యజమానులయొక్కయు కార్మికుల యొక్కయు ప్రతినిధులు గల కమిటీలు అప్పుడప్పుడు యిద్దరూ కలిసి రోని సంప్రతించుకొనుచు, పరిస్థితులు విమర్శించుచు కార్యమే ప్రారంభంలోనే చిక్కులను పరిష్కారము చేసికొనుచుండవలెను. జీతబత్తెముల విషయములోను పనివాండ్ల సాధక బాధకముల విషయములోను ఏవైనా వివాదములుండేయెడల ఉభయులు యుక్తాయుక్త పరిజ్ఞానముతో విమర్శించి పరిష్కరించుకొనవచ్చును. సాధారణంగా ఏదో చిన్న కారణంవల్లనే తగాదా ఆరంభమౌతూంటుంది. మొదటినుండియు ఎప్పటికప్పుడు యీ కమిటీలద్వారా సంప్రతింపులు జరుగుతూ ఉండేయెడల యజమానులకు నిజసందర్భములు బోధపడుతూ ఉండగలవు. కార్మికులకు అట్టి సంప్రతింపుల మూలకముగానే కారణ యోగ్యమా కాదు వ్యవహారం విమర్శించిన తర్వాతనే సంప్రతింపులు ప్రారంభించవలెను. అప్పుడు నిజసందర్భములు గోచరించును. ... కార్మికుల వాదనలను, కార్మికులకు కావలసిన సదుపాయములనుగూర్చియు ఈ కమిటీలలో ఉభయులు చర్చించుకొనవచ్చు. యజమానులు తమ సాధకబాధకములను కూడా కార్మికసంఘ ప్రతినిధులకు తెలియజెప్పుకొనుచు తమ అవసరములనుగూర్చి చర్చించుటకును కార్మికవర్గ సహకారమును కోరుటకును యీ కమిటీలయందు అవకాశ ముండును. ఇట్టి చిక్కులను ఎప్పటికప్పుడు తొలగించుటవల్ల పని ఎక్కువ సమర్థముగా జరుగును.

సంప్రతింపుల సంఘములు

యుద్ధకాలములో ఇదేరీతిగా కార్మిక ప్రతినిధులును యజమానులును కలిసి సంప్రతించుకొను పద్ధతి యేర్పాటుచేయబడెను. ఇంగ్లాండులో సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఇటువంటి సలహాసంఘములు ప్రతిపరిశ్రమను ఏర్పడవలెనని నొక్కి వక్కాణించుచున్నారు. ఈపద్ధతి యుద్ధకాలమందు చాలా బాగా అక్కరకు వచ్చినది. కనుక మనదేశంలో కూడా యీపద్ధతి ప్రస్తుతము అక్కరకు రాగలదు. అందుల కెట్టి సందేహమున్నూ లేదు.

పైరీతిగా ఎన్ని కట్టుదిట్టములు చేసినప్పటికీ వ్యవహార వర్తనసానములో కార్మికులకు పారిశ్రామికులకు పరస్పర సహకార సద్భావము లేక ఉంటే కేవలము ప్రయోజనంలేదు. కనుక, పరిశ్రమల్ల లాభములన్నింటిని యజమానులే మూటగట్టుకొన కోరులుచున్నారని, కార్మికవర్గమునకు పారిశ్రామికులు కలుగచేయవలెను. కార్మికుల ధిక్కారములకు మూలకారణములు సామాన్యంగా స్వల్ప విషయములుగానుండును. అట్టివాటిని ప్రారంభములోనే సౌఖ్యంగా పరిష్కారం చేసి వారిని సమాధాన పరచవలెను. ఉభయులు తమ బాధ్యతలను హక్కులను గ్రహించి ప్రవర్తించవలెను. బ్రహ్మాండమైన సంస్థను భద్రంగా నిర్వహించుటకు క్రమశిక్షణ అవసరము. కనుక మేస్త్రీలు, సూపరువైజర్లు యితర శిల్పకారులు నిపుణులు కాఠిన్యం లేకుండా దాక్షిణ్యంలో క్రమశిక్షణ అమలు జరపవలెను. కార్మికులు కూడా తాము నిర్వర్తించెడి పనియందు శ్రద్ధాసక్తులను ఉత్సాహమును కనబరచవలెను. వ్యాపారసంస్థ సవ్యంగా సాగుచుండిన యెడలనే ఉభయులకు క్షేమకరమని ఉభయులు గ్రహించవలెను. వారి వారి స్వలాభములమాట యటుండగా పరిశ్రమను జయప్రదంగా సాగించవలెనను శుభసంకల్పం ఉండవలెను. భారతదేశంలో మనము ఈ సమయంలో మన శక్తిసామర్థ్య సంపదను వ్యర్థము చేసికొనరాదు. పరిశ్రమకు కావలసిన ముడిసరుకులు సమృద్ధిగా ఉండవచ్చును. నేర్పరులైన పనివాండ్లు లభించవచ్చును. కాని, యజమానులు కార్మికులు సహకారభావంతో పనిచేయవలెను. ఆరీతిగా పనిచేసిన యెడల దేశములోని పరిశ్రమలు పెంపొంది ప్రజల జీవనోపాధి హెచ్చగలదు. ఆట్టి పరిశ్రమాభివృద్ధియందు నౌకానిర్మాణము పరిశ్రమాధార భూతమై అగ్రస్థానము వహించుచున్నది.

శ్రీ ఐ. ఎస్. వంకవాలా

కార్మిక సమస్య పరిశీలన

పనివారికి హక్కులను తెలుపుటతోబాటు వారి ధర్మాలనూ వివరించి చెప్పాలి

కార్మికులకు నూత్నవిద్యాబోధ ఆవశ్యకత: కొన్ని సూచనలు

[శ్రీ కె. వై. కృష్ణమూర్తి]

కార్మిక వ్యవహారసమస్య చాలా తేలికయైన విషయంగా కన్పిస్తుంది. కాని అది చాలా క్లిష్టమైనది. యుద్ధం ముగిసి శాంతి పరిస్థితులు ఏర్పడినందువల్ల కలిగిన పరివర్తనం సాంఘిక వ్యవస్థయందు కలిగెడి మార్పులు అనివార్యంగా యీ కార్మిక సంక్షోభము లు సంభవించుచున్నవని వాదించుటకు వీలులేదు. అంతకన్న ఎక్కువ అంతరార్థము అందు లేకలదు. ఆర్థికం, రాజకీయంగా, సాంఘికంగా యీ సంక్షోభంలో ఒకవరమార్గం ఉన్నది. కలిగినవాండ్లకు లేనివాండ్లకు సహజంగా సంఘర్షణ ఉంటుంది. కాని, యీ సంఘర్షణయందు ప్రత్యక్షమవుతూ ఉండే విద్వేషావేశములు మాత్రం అనవసరమైనవి.

ఈ కార్మిక వివాదములలో ఒకపక్షమున కార్మికులు, మరొక పక్షమున యజమానులు కక్షిదారులైయున్నారు. ప్రజలు కానికి కూడా ఒకవిధంగా సంబంధ ప్రసక్తి ఉన్నది. ఈ మూడో కక్షిదారు సంగతి సామాన్యంగా మరచిపోతూ ఉంటారు. కాని యీ మూడోపార్టీ యొక్క యోగక్షేమమే యీ కార్మిక వివాదములో ప్రధానాంశములు. కాని అరీతిగా విస్మరించరాదు.

సాంఘిక, రాజకీయార్థిక ప్రయోజనములు

ఇందులో యిమిడియున్న ముఖ్యాంశములను పరిశీలిద్దాం. అవి ఏవనగా, సాంఘిక రాజకీయ ఆర్థిక ప్రయోజనములు.

ప్రస్తుతము దేశంలో ధరలు విపరీతంగా హెచ్చినవి. అందువల్ల ముఖ్యంగా కార్మికులు తమ వేతనాభివృద్ధులకై సమ్మెలు చేయుచుందురు. పనిలో అశ్రద్ధ, నిర్లక్ష్యము చూపుచుంటారు. ఇది ఆర్థిక సంబంధమైన కారణము. కార్మికుడు జీవితం సరిగా గడుపక అనేక బాధలు పడుచున్నందువల్లనే ముఖ్యంగా సమ్మెలు సాగిసాడు. కేవలం పనిదాకోసం సమ్మెచేస్తాడనుట హాస్యాస్పదం. సమ్మె మూలంగా దేశానికి సంభవించేది ఏమిటి? సమ్మె చేసినవాడు జీతబత్తెములు నష్టపడతాడు. యజమానికి వ్యాపారం స్తంభించి నష్టము కలుగుతుంది. ప్రజలకు కావలసిన వస్తువుల ఉత్పత్తి కానందువల్ల ప్రజలు ఇబ్బంది పడతారు. ఈ సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వానికి ఆయాసము శ్రమ కలుగుతుంది. దేశానికి విపరీతమైన ఆర్థిక నష్టం కలుగుతుంది. ప్రస్తుత పరిస్థితులలో ఇటువంటి ఆర్థిక నష్టములను భరించగల శక్తి దేశానికి లేదు. ఈ విషయములను కార్మికులు చాలామంది గ్రహించరు. వారిని యీ విషయములో అర్థం చేసికొనిచ్చేవారు కూడా లేరు. కార్మికులు సమ్మెకట్టి ఉత్పత్తి తగ్గి వస్తువుల గిరాకీ హెచ్చి మరింత ఎక్కువగా ధరలు పెరుగగా వు కార్మికులు సంపాదించే స్వల్ప ద్రవ్యం జీవితావసరములకు చాలదు. సమ్మెచేయుట వల్ల వారు ఏవో కొద్ది లాభాలు కొన్ని సాధించవచ్చు కాని, ఆ స్వల్పాదాయ వృద్ధివల్ల వారి కొనగోలు శక్తి వారు పొందిన నష్టానికి పరిహారం సరిపోదు అది అట్లుండగా, దేశానికి ఆర్థికంగా అపారనష్టం కలుగును. హెచ్చు జీతాలు ఇచ్చినంతమాత్రంచేత వారి జీవిత సౌఖ్యము అభివృద్ధి హెచ్చునసేమాట అసత్యము. స్వల్పంగా హెచ్చుగా లభించిన ద్రవ్యం వారిచేతులలో నిలువదు అనేక దుర్వ్యసనములకు దురభ్యాసములకు దుర్వినియోగం చేస్తారు. వారికి సుఖంగా జీవనం చేయుటకు తగిన సౌకర్యములు కావు అవి వారికి దుర్లభములైనవి. వారి శక్తికి మించినవి డబ్బు! దాచుకొనడం వారికి అలవాటులేనిపని కనుక ఇక ప్రతీకిదు ఏమిటి? వారికి జీతాలు హెచ్చుచేయుడం కంటె వారి జీవితావసరములకు కావలసిన పదార్థములను వారికి సప్లయి చేయడం మంచిది వారి జీవితములో కొంతభాగమైనను యీరీతిగా సరకుల రూపములో యిచ్చుట వారికి శ్రేయస్కరం. వారికి కావలసిన యితర సౌకర్యములకు సప్లయి చేయుటకు వారి జీతములో కొంతభాగము వినియోగించవచ్చును. మనదేశంలో వ్యవసాయపు కూలీలకు ధాన్యరూపంగా వస్త్రరూపంగా వారి శ్రమ ఫలలను ఇచ్చుట చిరకాలమునుండి వచ్చుచున్నప

వస్త్రముల రూపంగా దీపంఖర్చుక్రింద ఇంటి అద్దెక్రింద యజమానులే వినియోగించవచ్చును.

ఈ విధంగా ఆలోచిస్తే సింధియా కంపెనీ నౌకానిర్మాణకాలలందు పనిచేయు పనివాండ్లకు మంచి సౌకర్యములు కల్పింపబడినవని చెప్పవచ్చును. వారికి సవ్యమైన వేతనములు, గిరాకీ బత్తెములు, లేక అద్దెలకు ఇండ్లు, మంచినీటిసప్లయి, విద్యుచ్ఛక్తి సప్లయి, ఉచితంగా వైద్యసహాయం, ప్రసూతి చికిత్సా సౌకర్యం వారి పిల్లలకు ఉచిత ప్రాథమిక విద్యాబోధన ప్రావిడెంటుఫండు, పని విరమించినవారికి ఉపకారవేతనములు వగైరా సదుపాయములు చేయబడినవి.

సమ్మెలకు రాజకీయకారణాలు

రాజకీయకారణములవల్ల జరిగే సమ్మెలు కొన్ని కలవు; ఏవో కొన్ని సిద్ధాంతాలయొక్క ప్రచారమునకై ఆ సమ్మెలు జరుగుచుండును. ఆ సిద్ధాంత ప్రతిపాదకులు తమ ప్రచారమునకై కార్మికుల స్వలాభ ప్రయోజనములను కూడా లక్ష్యం చేయకుండా ప్రవర్తిసారు. వారి సిద్ధాంతాలు ఆశయములు సరియైనవా కావా అనే ప్రశ్నమాట అటు ఉంచండి కాబట్టి ఇటువంటి విషయములలో కార్మికులకు యుక్తాయుక్త పరిజ్ఞానము కలుగ చేయుటకు వారికి జ్ఞానాభివృద్ధి కలుగచేయవలెను. ఈ దేశములో యంత్రాగారములు మొదలగు పరిశ్రమలయందు పని చేయు కార్మికులు 80 లక్షల మంది ఉన్నారు. కాని సొంత భూమి అనేది లేకుండా వ్యవసాయపు కూలీలుగా పనిచేసెడివారు అత్యధిక సంఖ్యాకులు. కాని, యంత్ర పరిశ్రమలలోని కార్మికులు కొంత నోరు కలవారు. వారు సంఘీభవించియున్నారు. అంతమాత్రముచేత వారు తమ మాటప్రకారమే సాగవలెనని దేశంలో వారే సర్వాధికారం వహించుటకు పూనుకొనియుండుట కమ్యూనిజం చాలా పెచ్చుపెరిగి బట్టినదని చెప్పవలెను. రాజకీయపక్షములకు సంబంధించినవారు కార్మికసంఘములకు నాయకత్వం వహించేయెడల యజమానికి అది దుష్పరిణామము ఉండగలదు. ... కాని నాయకత్వమువల్ల కార్మికులే నష్టపడగలరు.

లభించిన లెక్కలనుబట్టి చూడగా ఈ దేశంలో జరిగిన సమ్మెలలో నూటికి 20 వంతు మాత్రమే ఫలప్రదమైనవి. ఏకముఖంగా వ్యవహరించి మాట్లాడుటలో పరిశ్రమల యజమానులసంఘము ఎక్కువ బలవత్తరముగా సమర్థంగా పనిచేయగలదు. కార్మికసంఘములు దుర్బలమైనవి. కార్మిక సంఘములకు నాయకత్వం వహించెడివారు బేజబాబుదారీగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారు. మొత్తంమీద వ్యవహార సందర్భములన్నియు శ్రద్ధగా పరిశీలించి చూస్తే, అనేకములైన సమ్మెలు చాలా స్వల్పములైన చిల్లర చిలిపికారణాలవల్ల కలిగినవే కార్మికనాయకుల బేజబాబుదారీని కూడా అది వ్యక్తము చేయుచున్నది.

సాంఘికముగ జరుగవలసిన న్యాయములు

సాంఘికముగా ఏర్పడిన కారణములు ... కనిపెట్టవలెను ... వలసిన పని ... సాంఘిక వ్యవస్థయందు హెచ్చు ... తగ్గుల వల్ల ఏర్పడే చిక్కులు త్వర

సాంఘికముగా జరుగవలసిన న్యాయము త్వరలో జరుగవలెను.

యజమానికీ, అతడి క్రింద పనిచేసే ఉద్యోగులకూ మధ్య ఏర్పడే అవ్యవస్థ పరిస్థితు లన్నిటినీ సర్దుబాటు చేయడానికి యథోచిత శాసననిర్మాణం సహాయపడేమాట వాస్తవమేగాని. కార్మికుని దుర్భరపరిస్థితులన్నిటికీ మూలకారణం అతడి విపరీత అజ్ఞానమే ననే విషయాన్ని మరచిపోకూడదు. అజ్ఞానాంధకారంలో పడివున్న కార్మికుడికి విద్యాబుద్ధులు నేర్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతవున్నదో, యజమానిపైనా అంతేవున్నది. కార్మికుల సక్రమమైన విద్యాప్రబోధం చేయడానికి యజమానులు ఫలప్రదమైన పద్ధతులను ఆలోచించాలి.

కార్మికులకు విద్యాబోధ

తగిన గ్రంథాలయాలను సృష్టించాలి. కేవలం చదవడం, వ్రాయడం లెక్కలు వేయడం చెప్పినంత మాత్రాన సరిపోదు. సౌఖ్యప్రదమైన జీవయాత్ర చేసే విధానాన్ని కూడా వారికి బోధించాలి. ఆధునిక విద్యాబోధనాపద్ధతులను అనుసరించడం అవసరం. వారిని కేవలం ఫ్యాక్టరీలలో, పాఠశాలలో బంధించి వుంచే పద్ధతి పనికిరాదు. విశాల ప్రాతిపదికపై అనేక స్థలాలలో ఈ బోధనా విధానం ఏక కాలాన ప్రారంభం కావాలి. తమ తమ నివాసాలలోనూ, ఫ్యాక్టరీలలోనూ, ఫ్యాక్టరీకు వస్తూ పోతూ దారిలోనూ, సమాజాలలోనూ, సభలలోనూ, సమావేశాలలోనూ ఇతరత్రానూ వారికి విద్యాబోధ గరపాలి ఈ విధానాన్ని అవలంబించక పోతే, కార్మికులలో విద్యావ్యాప్తి సమస్యను ఫలప్రదంగా పరిష్కరించలేము.

కార్మిక మహాజనాన్ని అతి సులువుగా రెచ్చగొట్టి ఉద్రిక్తులను చేసే, కార్మిక నాయకులు, ఆ కార్మికులలో వారివారి విధ్యుక్త ధర్మాలను అవగాహన చేసుకునేట్లు చేయడంలో ఏమాత్రం శ్రద్ధ వహింపక పోవడం శోచనీయమే. వారి విధులేమిటో ముందు బోధించి, తర్వాత వారి హక్కులను కూడా చెప్పాలి. విధ్యుక్త ధర్మ శాస్త్రాలను అర్థం చేసుకోకుండానే హక్కులకోసం పాట్లపడడం పనికిరాదు. అందువల్ల వారు నిర్వహించవలసి, విధులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. మనం ప్రజాస్వామ్య యుగంలో నివసిస్తున్నాము. ప్రజాస్వామ్యమంటే నీవు నీ ఇష్టం వచ్చింది చేసే స్వేచ్ఛాధికారం కాదు. నీ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించే స్వేచ్ఛ ప్రజాస్వామ్యం.

కార్మిక నాయకత్వం ఎంత లోపభూయిష్టం గా వున్నప్పటికీ, తప్పు అంతా ఆ నాయకులపైనే వేయడం కూడా న్యాయం కాదు. ఇప్పటికీ పాతకాలపు అధికారాన్ని చెలాయించదలిచే, కామేదో కార్మికులను ఉద్ధరిస్తున్నామనుకొనే పారిశ్రామిక యజమానులు చాలామంది లేకపోలేదు. నేటి నూత్న పరిస్థితులలో ఇట్టి పాతబడిన దృక్పథానికి స్థానంలేదు. ఈ దృక్పథాన్ని నెమ్మదిగా సవరించుకోవాలి. ఉత్పత్తిలో కార్మికులు భాగస్వాములు వారి సహజ భాగస్వామ్యాన్ని యజమానులు గుర్తించి తీరాలి.

ప్రభుత్వ బాధ్యత

ప్రభుత్వం కూడా జీవితావసర సామగ్రి ధరలను స్థిరీకరించడానికి శాయశక్తులా ప్రయత్నం చేయాలి. ఇట్టి స్థిరీకరణ లేకపోతే, జీతనాలను ఒక అదుపులో వుంచడమన్నది సాధ్యపడదు. యజమాని, ఉద్యోగి, ప్రభుత్వము ఈ మూడు శాఖలు కలసి అభ్యుదయ పథావలంబులై సూచనలను అనుసరించినట్లయితే మానవ హక్కుల నిరూపణలోనూ, సామాజిక ధర్మసాధనలోనూ మానవకృషికి కిమ్మతు కట్టడంలోనూ నూత్న దృక్పథం అవతరిస్తుందని అందరూ ఆశించవచ్చు

నౌకా నిర్మాణ పరిశ్రమ: ప్రభుత్వ సహాయావశ్యకత

సముద్రతీరం గలిగి నౌకా వాణిజ్యాన్ని సాగించే ప్రతిదేశానికీ నౌకా నిర్మాణ పరిశ్రమ ఉండడం చాల ముఖ్యమని అందరూ గుర్తించినదే. పూర్వార్ధగోళంలో కేంద్రస్థానమందుండి సువిశాలమైన సముద్రతీరం గల భారతదేశంలో నౌకా నిర్మాణ పరిశ్రమాభివృద్ధి అత్యంతావశ్యకము. రెండు ప్రపంచ మహాయుద్ధాలు గడచిన అనంతరం యిప్పటికీ భారతదేశం స్వంతంగా తనకు కావలసిన నౌకలను నిర్మించుకోలేని స్థితిలో ఉండడాన్ని బట్టిమాస్తే, నౌకానిర్మాణ పరిశ్రమాభివృద్ధి ఆవశ్యకత ఎంతో వేరుగా చెప్పనవసరంలేదు. ప్రస్తుతం భారతదేశానికున్న నౌకా పరిమాణం షుమారు 3 లక్షల టన్నులు. తీర వాణిజ్యాన్ని పూర్తిగా భారత నౌకలే నిర్వహించేందుకు, విదేశాలతో సాగే ఎగుమతి దిగుమతి వాణిజ్యంగూడా ఎక్కువగా భారత నౌకలద్వారానే జరిగేందుకు వీలుగా, యీ నౌకా పరిమాణాన్ని కనీసం 20 లక్షల టన్నులవరకు పెంపుచేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. అయితే సమధిక ప్రోత్సాహం తగినంతగా ద్రవ్యసహాయము ప్రభుత్వంనుంచి లభించకుండా, 20 లక్షల టన్నులవరకు నౌకలను నిర్మించ గల బ్రహ్మాండమైన పరిశ్రమను నెలకొల్పడ మసాధ్యమనే విషయం వెన్వెంటనే గోచరిస్తుంది. ప్రభుత్వ సహాయం లేకుండా, ఎన్ని సంవత్సరాలు గడిచినా, భారతీయ నౌకా నిర్మాణ పరిశ్రమ దీర్ఘానుభవ, అసాధారణ ప్రాబల్యం, తగినంత ప్రభుత్వ సహాయంగల వైదేశిక నౌకానిర్మాణ పరిశ్రమతో పోటీకి తట్టుకోలేదు.

పారిశ్రామికంగా బాగా అభివృద్ధి పొందిన బ్రిటన్ అమెరికాలవంటి దేశాలలో కూడా నౌకానిర్మాణ పరిశ్రమలకు ప్రభుత్వసహాయం ఏదో ఒకరూపంలో లభిస్తున్నది. బ్రిటిషువారికీ, విదేశీయులకు కావలసిన నౌకలను నిర్మించడానికి తోడ్పడుతూ, బ్రిటన్‌లో నౌకానిర్మాణ పరిశ్రమలకు, స్వల్పవడ్డీమీద పెద్దపెద్ద ఋణాలను ప్రభుత్వం ఇస్తున్నది. నౌకాదళానికి కావలసి ఓడలను తయారు చేయడానికి కూడా యీ పరిశ్రమలకే ఆర్డరివ్వబడుతున్నాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం దాదాపు 14 కోట్ల రూపాయలను వెచ్చించి యుద్ధకాలంలో నౌకానిర్మాణ పరిశ్రమను నెలకొల్పడానికి అనేక నూతన విధానాలను అవలంబించింది. వివిధ రూపాలలో ప్రభుత్వమిచ్చిన సహాయం ఫలితంగా, యీనాడు కెనడా నౌకానిర్మాణ పరిశ్రమ, ప్రపంచంలో మూడవస్థానం ఆక్రమించగలిగింది. యుద్ధకాలంలో అమెరికా తన నౌకా నిర్మాణ పరిశ్రమను యెంత బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకొన్నదీ విదితమే. కాబట్టి ప్రస్తుతం శైశవదశలో ఉన్న భారత నౌకాపరిశ్రమకు ప్రభుత్వ సహాయం అత్యంతావశ్యకము.

నౌకా నిర్మాణ పరిశ్రమ సలహాసంఘ సిఫార్సులు

దేశంలో నౌకానిర్మాణ పరిశ్రమ నెలకొల్పడానికి అనువైన మార్గాలను అన్వేషించేందుకు, రక్షణసుంకాలు ద్రవ్యసహాయం, పరిశోధక గ్రాంటు, ఉపయుక్తమైన సలహాలు, యీ రూపేణా ప్రభుత్వమే విధంగా తోడ్పడాలో సూచిస్తూ తగిన సిఫార్సులు చేసేందుకు, సర్ బి. రామారావు అధ్యక్షుడుగా 1945 లో ఒకనౌకా నిర్మాణపరిశ్రమ సలహాసంఘం యేర్పాటు చేయబడింది.

విశాఖపట్టణంలో నౌకా నిర్మాణ శాలను సమగ్రంగా పరిశీలించినపిమ్మట, అధ్యక్షుడు సర్ బి. రామారావు ప్రభుత్వానికి యీ విధంగా తెలియజేశాడు.

"బ్రహ్మాండమైన అవరోధాలెన్నో ఉన్నప్పటికీ విశాఖపట్టణంలో సిండియా నౌకా నిర్మాణశాల నిర్మింపబడింది. ఈ పనికి పూనుకోవడంలో సింధియా కంపెనీ చాలా సాహసాన్ని ప్రదర్శించింది. ప్రత్యక్షరూపేణా, లేక పరోక్షరూపేణా ప్రభుత్వ సహాయం లేక ఈ కంపెనీ ధైర్యమేదంటే భారతదేశంలో నౌకానిర్మాణ పరిశ్రమాభివృద్ధి ఆశించవలసినవరకు కుంటుపడిపోతుంది. కాబట్టి యీ కంపెనీకి ప్రభుత్వం సర్వవిధాలా సహాయపడాలని, యీ కంపెనీ విశాఖపట్టణంలో నౌకానిర్మాణశాలను ... త్వరలో పూర్తిచేసేందుకు వీలుగా, తగినంత ద్రవ్యసహాయాన్ని, నౌకానిర్మాణానికి ఉపయుక్తమైన సలహాలను ప్రభుత్వం యివ్వాలని నా అభిప్రాయం. సింధియా కంపెనీ కొన్ని ఓడల నిర్మాణం పూర్తి చేసిన పిమ్మట, ప్రభుత్వ ద్రవ్యసహాయం, ఏ రూపంలో యెంతవరకు కంపెనీకివ్వాలి అనే విషయాన్ని, అవసరమైతే టారిఫ్ బోర్డుతో సమాలోచించి నిర్ణయించవచ్చు"

నౌకానిర్మాణ సలహాసంఘం 1945 లో నియమింపబడింది. బహుజాగ్రత్తగా పరిశీలన జరిపినపిమ్మట, ఈ సంఘాధ్యక్షుడు నౌకానిర్మాణ పరిశ్రమను సుస్థిరంగా నెలకొల్పి, యితోధికంగా విస్తరింప చేయడానికి ప్రభుత్వం సర్వవిధాలా సహాయపడాలని సిఫార్సు చేశాడు. తీర వాణిజ్యమూ, విదేశ వాణిజ్యము, భారతీయ నౌకలే నిర్వహించేందుకు గాను, సత్వర నౌకా పరిమాణాభివృద్ధి ప్రభుత్వ పథకాన్ని, కడచిన నవంబరు మాసంలో, ప్రభుత్వ వాణిజ్య శాఖామాత్యుడు వివరించాడు. సింధియా కంపెనీ, చాలా ధనాన్ని వెచ్చించి, తగిన సాధన సంపత్తి గలిగి అధునాతనమైన నౌకా నిర్మాణశాలను నెలకొల్పింది. దాదాపు 7 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులున్నారు. విశాఖపట్టణంలో నిర్మించబడే, పెద్ద ఓడలు, తీర వాణిజ్యాన్ని, విదేశ వర్తకాన్ని నిర్వహిస్తూ శాంతి సమయంలో దేశానికి సేవచేయగలవు. యుద్ధకాలంలో ద్వితీయ రక్షణశ్రేణిగా ఉపకరించగలవు. ఇందుకు యిప్పుడు కావలసింది ప్రభుత్వ సహాయం. విశాఖపట్టణం నౌకా నిర్మాణ శాలకు సహాయం చేయడం విషయంలో భారత ప్రభుత్వం చురుకైన విధానాన్ని అనుసరించాలి. నౌకానిర్మాణశాలకు రైల్వే సంబంధ మేర్పరచడానికి ప్రభుత్వం వేసుకొన్న ప్లానులు వెంటనే అమలు జరగాలి. విశాఖపట్టణం రేవువద్ద పెద్ద "డ్రైడాక్" ను నిర్మించాలి. నౌకానిర్మాణ పరిశ్రమ యెడ ప్రభుత్వం తమ విధాన మేమిటో వెంటనే స్పష్టం చేయాలి. విశాఖపట్టణంలోని నౌకా నిర్మాణశాలను, 7 లేక 8 బెర్తుల వరకు విస్తరింపచేయడానికి ప్రభుత్వం 2 ప్లానులను ఆలోచించాలి. దేశానికి ప్రధానమైన యీ పరిశ్రమని సంపూర్తిగా అభివృద్ధి చేయాలనే దృష్టితో, ప్రభుత్వం వీలైనంత త్వరలో ఒక నిర్ణయానికి రాగలదని ఆశించవచ్చు.

"భారత నౌకా పరిశ్రమకు సహాయం విరివిగా లభించగలదు"

అధివివేశ ప్రభుత్వ పట్టుసూత్ర ప్రణాళికను వివరిస్తూ వాణిజ్య మంత్రి భాభా హామీ

బొంబాయిలో గత నవంబరు 8న జరిగిన నౌకావ్యాపార ప్రతినిధుల సమావేశంలో భారతప్రభుత్వ వాణిజ్య శాఖామంత్రి అయిన శ్రీ సి. హెచ్. భాభాగారు ఉపన్యసిస్తూ భారతీయ నౌకా దళాన్ని వృద్ధిచేసి నౌకారవాణా వ్యాపారాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం అమలు జరుపదలచిన ఒక పట్టుసూత్ర ప్రణాళిక ప్రకటించారు. ప్రైవేటు సంస్థతో ప్రభుత్వం కూడా కలిసి జాయింటుగా ఈ వ్యాపారాన్ని నిర్వహించాలని అభిప్రాయపడుతోంది.

ప్రణాళికలోని అంశాలు

మూలంగా ప్రభుత్వం చేసిన పథకంలోని అంశాలివి. వివరాలను నౌకావ్యాపార సంస్థలతోనూ తదితర వర్గాలతోను చర్చలు జరిపినమీదట నిర్ణయించడం అవుతుంది:—

(1) ప్రభుత్వం వెంటనే రెండుమూడు సమిష్టి నౌకావ్యాపార సంస్థలను స్థాపించాలి.

(2) ఈ సమిష్టి సంస్థలన్నింటిలోనూ ప్రభుత్వానికి మూలధనంలో కనీసం 51% అయినా విలువచేసే వాటాలు ఉండాలి. మిగతా వాటాలు ప్రైవేటు కంపెనీలు ప్రజలు కొనుక్కోవచ్చును.

(3) తమ వాటాధనం మూలధనంలో ఎన్నోవంతు ఉంటె అన్నోవంతు మంది డైరక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది

(4) ఏ ప్రైవేటు కంపెనీ వీటి సమయాన రెండు మూడు కార్పొరేషనులలో పాల్గొనడానికి వీలుండదు; ప్రతి కంపెనీకి ఒక్క కార్పొరేషనులో మాత్రమే వాటాలు ఇవ్వబడతవి. రెండు మూడు ప్రైవేటుకంపెనీలు కలసి ఒక యూనిట్‌గా సంస్థలో పాల్గొనవచ్చును.

(5) ఈ విధంగా చేరిన కంపెనీలు కార్పొరేషనుకు లోబడిన ఏజెంట్లుగా మాత్రమే వ్యవహరించాలి.

(6) ఏ కార్పొరేషనుకు సాధారణంగా లక్ష టన్నులకన్న ఎక్కువ ఉండకూడదు.

ఈ విధంగా ప్రభుత్వంకూడా నౌకా వ్యాపారంలో పాల్గొనడంవల్ల, విపరీతపు పోటీలు తగ్గుతవి. వ్యాపారం అంతా ఏ ఒక్క కంపెనీయో హస్తగతం చేసుకొనే ప్రమాదంకూడా నివారణ అవుతుంది.

నౌకావ్యాపారానికి ప్రతిబంధకాలు

మన నౌకావ్యాపారానికి రెండు ముఖ్యమైన ప్రతిబంధకాలు ఉన్నవి.

ఒకటి, అవసరానికి తగినన్ని నౌకలు లేకపోవడం, రెండు సుశిక్షితులైన నావికులు దొరక్కపోవడం. మొదటి ప్రతిబంధకం దాటడానికి రెండుమూడు ఉపాయాలు ఉన్నవి. ఒకటి ఇండియాలోగాని, విదేశాలలోగాని కావలసిన నౌకలు కట్టించుకోడం, రెండు అమెరికానుంచి గాని ఇతర దేశాలనుంచిగాని అమ్మకానికి ఉన్న నౌకలు కొనుక్కోవడం. ప్రస్తుత పరిస్థితులలో నౌకలు కొత్తగా నిర్మించడం సాధ్యమైన పనిగాదు. కాబట్టి మన నౌకాదళం త్వరితంగా అభివృద్ధి కావాలంటే పాశ్చాత్య దేశాలలో అమ్మకానికి ఉన్న నాతనౌకలే కొనుక్కోవడం మంచిది. ఇక రెండో ప్రతిబంధకానికి వస్తే మన వ్యాపారానికి కావలసిన తర్ఫీదైన నావికులు లభించాలంటే, ఇప్పుడున్న శిక్షణ సౌకర్యాలను విస్తరింపజేసి, సాధ్యమైనంత త్వరలో వీలైనంత ఎక్కువమందికి తర్ఫీదు చేయడానికి ప్రయత్నించాలి. ప్రస్తుతం ఒక్క డఫరిన్ నౌకమీద మాత్రమే విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ [illegible] నోపాయాలు ఆలోచించు X లాదులకై ప్రభుత్వం ఒక కమిటీగూడా నియమించింది. అన్ని శాఖలలోనూ నావికులకు తగిన శిక్షణ ఇవ్వడానికి క్లాసులు ఏర్పాటు చేయాలని కూడా ప్రయత్నిస్తున్నాము"


న్యాయమైన కోర్కెల నెరవేర్పడానికి చేయవలసినదంతా చేస్తాము

కోస్తా వ్యాపారంలోనూ విదేశ వ్యాపారంలోనూ భారతీయ నౌకాసంస్థలకు కొన్ని వాటాలు రిజర్వు చేయాలని ప్రైవేటు సంస్థలు చేస్తున్న విజ్ఞప్తిని పురస్కరించుకొని భాభాగారు ఇలా అన్నారు:

భారతీయ నౌకాసంస్థల న్యాయమైన కోర్కెలను నెరవేర్చడానికి ప్రభుత్వం తనకు సాధ్యమైనదంతా చేస్తుంది. నౌకా వ్యాపార నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాటు చేయదలచుకొన్న సమిష్టిసంస్థలు అభివృద్ధిలోకి వచ్చి నౌకావ్యాపారం అంతా పూర్తిగా ఈ సహకార ప్రాతిపదికపై పునస్సంఘటితం కాగలదని ఆశిస్తున్నాను."

సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ, లిమిటెడ్.,

భారత నౌకావాణిజ్యాభివృద్ధిలోను, భారత నౌకానిర్మాణ పరిశ్రమాభివృద్ధిలోను ప్రప్రథములు.



ఏజెంట్లు:

నరోత్తమ్ మొరార్జీ అండ్ కో.

సరుకుల, ప్రయాణీకుల సర్వీసులు

అసోసియేటెడ్ కంపెనీలు

బెంగాల్ బర్మా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్,
ఇండియన్ కో-ఆపరేటివ్ నావిగేషన్ అండ్ ట్రేడ్ కంపెనీ, లిమిటెడ్.,
హాజ్‌లైన్ లిమిటెడ్,

బాంబే స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్,
ఈస్టరన్ స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్,
రత్నగర్ స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్,
ఎయిర్ సర్వీసెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,

సింధియా హవుస్, బెల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి.

జాతీయ నౌకా పరిశ్రమను ప్రోత్సహించండి.

Edited, Printed & Published by S Sambbu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G T Madras